క్లుప్తంగా

ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు ప్రారంభం


వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న ఎస్‌ఐ, నాయకులు

గొలుగొండ: క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించాలని, చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు నడవాలని ఎస్‌ఐ నారాయణరావు తెలిపారు. రెల్లి సంఘం ఆధ్వర్యంలో గొలుగొండలో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు శనివారం ఆయన ప్రారంభించారు. నాలుగు మండలాల నుంచి 30 జట్లు పాల్గొన్నాయి. రూ.10 వేలు, రూ.5 వేలు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా ప్రకటించారు. మాజీ ఎంపీపీ కుంత్సం లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ కసిపల్లి అప్పారావు పాల్గొన్నారు.

నేడు అర్జునగిరిలో తీర్థం

చీడికాడ: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆదివారం అర్జునగిరిలో ఆది దేవుడు స్వయంభూ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దేవాలయం వద్ద తీర్థం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు పానంగపల్లి శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఉదయం నుంచి ఆలయంలో భూదేవి, శ్రీదేవి సమేత వరాహ లక్ష్మీ నసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తామన్నారు.

కమనీయం గోదాదేవి కల్యాణం


గోదాదేవి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

బుచ్చెయ్యపేట: భోగి పండగ సందర్భంగా శనివారం వడ్డాది వేంకటేశ్వర స్వామి ఆలయంలో రంగనాథస్వామి, గోదాదేవి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కల్యాణ ఘట్టాన్ని తిలకించారు.
మాడుగుల/మాడుగుల రూరల్: స్థానిక పార్థసారథి స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం జరిగింది. కె.జె.పురంలో గోదాదేవి కళ్యాణోత్సవం నిర్వహించారు.

పల్లె పరవశం

- ఆనందోత్సాహాల మధ్య భోగి వేడుకలు
- ఉత్సాహంగా ఆటపాటల పోటీలు
- వలస జీవులతో గ్రామాల్లో సందడి

ఇన్నాళ్లూ వెలవెలబోయిన గ్రామాలు.. పట్టణాల నుంచి చేరుకున్న జనాలతో సందడిగా మారాయి. ఇళ్ల ముగింట గొబ్బెమ్మలు, రంగవల్లులు, డూడూ బసవన్నల హడావుడితో ఆడపడుచుల సంప్రదాయాలతో పల్లెలు కళకళలాడుతున్నాయి. హరిదాసులు, తదితర కళాకారుల ఆటపాటలతో హోరెత్తాయి. శనివారం వేకువజామునే వీధివీధినా భోగి మంటలతో వెలుగులు విరజిమ్మాయి. ఘుమఘుమలాడే పిండి వంటలను ఆస్వాదిస్తూ.. సంప్రదాయ దుస్తులతో చిన్నాపెద్ద తేడా లేకుండా ఆనందంలో మునిగి తేలుతున్నారు.

సాక్షి నెట్‌వర్క్: నర్సీపట్నంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కుటుంబ సభ్యులతో కలిసి భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన భోగి వేడుకల్లో డీసీసీబీ చైర్‌పర్సన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు పాల్గొన్నారు. వాకర్స్ క్లబ్ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని భోగి మంట చుట్టూ ప్రదర్శనలు చేశారు. పిల్లలు గాలి పటాలతో సందడి చేశారు. బలిఘట్టం సాంస్కృతిక చారిటబుల్ సంస్థలో నిరాశ్రయులు భోగి వేడుకను సందడిగా చేసుకున్నారు. వేంకటేశ్వరస్వామి, సాయిబాబా, శ్రీదుర్గామల్లేశ్వ ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.


నర్సీపట్నం: కుటుంబ సభ్యులతో భోగి వేడుకలను జరుపుకుంటున్న ఎమ్మెల్యే గణేష్


చీడికాడ: అర్జునగిరిలో భోగి మంటలు వేస్తున్న దృశ్యం


రోలుగుంటలో సాంఘిక, జానపద దేవతామూర్తుల వేషధారణలో చిన్నారులు


నర్సీపట్నం: గాలిపటాలతో సందడి చేస్తున్న చిన్నారులు

రసవత్తరంగా క్రికెట్ పోటీలు

మాకవరపాలెం: అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్వర్యంలో శనివారం తామరం ఉన్నత పాఠశాల ఆవరణలో క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగాయి. రాత్రికి డ్యాన్స్, ముగ్గుల పోటీలు కూడా జరిగాయి. ఇందులలో విజేతలకు ఆదివారం బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. తూర్పు కాపు సంఘ మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, గ్రామ పెద్దలు కోసూరు నూకినాయుడు, శ్రీను, సురేష్ పాల్గొన్నారు. శెట్టిపాలెంలో సర్పంచ్ అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు మహుమతులు అందజేశారు.


పోటీల్లో బ్యాటింగ్ చేస్తున్న హరిబాబు

విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు

నాతవరం: విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు అవసరమని సర్పంచ్ పైల శిరీషా తెలిపారు. చెర్లోపాలెం రామాలయం వద్ద ముగ్గులు పోటీలు నిర్వహించారు. వీటిని గ్రామపెద్దలు, సర్పంచ్ న్యాయ నిర్ణేతలతో కలిసి పరిశీలించారు. మాజీ సర్పంచ్ మాకిరెడ్డి వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎం. భద్రాచలం పాల్గొన్నారు.


ముగ్గుల పోటీలు

గురువులకు సంక్రాంతి పురస్కారాలు


సూర్యనారాయణను సత్కరిస్తున్న సభ్యులు

చోడవరం రూరల్: స్థానిక డ్రాయింగ్ టీచర్, చిత్ర కళానిలయం వ్యవస్థాపకుడు బొడ్డేడ సూర్యనారాయణను అనకాపల్లి గౌరీ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం సంక్రాంతి పురస్కారంతో సత్కరించింది. శనివారం స్థానిక గౌరీ గ్రంథాలయంలో గురజాడ పాఠశాల డైరెక్టర్ మల్ల కృష్ణాజీ, రిటైర్డు ఉపాధ్యాయిని మల్లేశ్వరి, డ్రాయింగ్ టీచర్ సూర్యనారాయణలను సత్కరించారు. ఆర్క్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్, రిటైర్డు ఆర్జీడీ తిరుమలరావు, ప్రేమ సమాజం ప్రసాదరాజు, కొండలరావు, కృష్ణారావు అభినందించారు.

రూ. 9.40 కోట్ల మేర సంక్షేమ లబ్ధి

గడప గడపకు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


పండూరుపాలెంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: వైఎస్సార్‌సీపీ మూడున్నరేళ్ల పాలనలో ఏ. కొత్తపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల ప్రజలకు సంక్షేమ పథకాలతో రూ. 9.40 కోట్ల మేర లబ్ధి చేకూరిందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. గ్రామ సచివాలయం పరిధి సంజీవపురం, పండూరుపాలెం, అచ్చియ్యపాలెం, చిప్పడపాలెం గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అచ్చియ్యపాలెం, పండూరుపాలెం, చిప్పడపాలెం గ్రామాల పరిధిలో మినీ అంగన్‌వాడీకి తక్షణమే ప్రతిపాదనలు పంపించాలని ఐసీడీఎస్ సీడీపీవో మంగతయారును ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ అచ్చియ్యపాలెంకు రూ. 20 లక్షలతో 10 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంక్ నిర్మిస్తామన్నారు. పండూరుపాలెంకు రూ. 15 లక్షలు, చిప్పడపాలెంకు రూ.20 లక్షలు, సంజీవపురానికి రూ. 15 లక్షలు చొప్పున మంజూరు చేశామని, ఈ నిధులతో ప్రతీ ఇంటికి కుళాయిలు నిర్మించి తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, సర్పంచ్ చింతల సత్యవెంకటరమణ, ఉప సర్పంచ్ పండూరు సరువునాయుడు, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మీ, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలంనాయుడు, వైఎస్సార్‌సీపీ యువజన మండలాధ్యక్షుడు కర్రి సూరినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు దాసరి గోపి, బండారు దేముడునాయుడు, కె.వి.రమణ, వంటాకు శ్రీను, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అల్లు సూర్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ టి.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందజేత


బాధిత కుటుంబానికి నగదు అందిస్తున్న సర్పంచ్ కనక మల్లీశ్వరి

కె.కోటపాడు: ఇటీవల గొండుపాలెం గ్రామానికి చెందిన ఈర్లి దేముడుబాబు(48) అనారోగ్యంతో మృతి చెందాడు. అతడికి వైఎస్సార్ బీమా వర్తించడంతో తక్షణ సాయం కింద సర్పంచ్ బండారు కనక మల్లీశ్వరి, ఎంపీటీసీ వంటాకు నారాయణమ్మ శనివారం రూ.10 వేలందించారు. మిగిలిన రూ.90 వేలు నామినీ బ్యాంకు ఖాతాలో జమ కానున్నట్లు సర్పంచ్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బండారు లక్ష్మణ, మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ బండారు మంగపతి, మాజీ గోవాడ సుగర్ ఫ్యాక్టరీ డైరక్టర్ దొగ్గ ఉమాశంకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ లోవరాజు పాల్గొన్నారు.

తులసీరావు మృతి పాడిరైతులకు తీరని లోటు


తులసీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బుచ్చెయ్యపేట: విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు మృతి పాడి రైతులకు తీరని లోటని విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి తెలిపారు. శనివారం కొమళ్లపూడి బల్క్ మిల్క్ కేంద్రం వద్ద తులసీరావు సంతాప సభ ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల సంఘం అధ్యక్షులు, రైతు సంఘం నాయకులు నివాళులర్పించారు. రైతులకు దన్నుగా నిలబడి పాడి గేదెలు కొనుగోలుకు వడ్డీలేని రుణాలందించారని కొనియాడారు. నాయకులు దేవర అప్పారావు, పెదిరెడ్ల మాణిక్యం, ముచ్చకర్ల అప్పారావు, సుంకరి శ్రీను, గొలజాన శ్రీను, గోకివాడ రాము, కోరుకొండ సూరి అప్పారావు, వేపాడ మధు, నైదాన రాజు పాల్గొన్నారు.

ఆధునిక వైద్య సేవలకు నిలయాలు.. నర్సీపట్నం, చోడవరం వైద్యశాలలు

Advt. Spl. Feature



అఖండ నామసంకీర్తన

ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలపించిన భక్తులు


కె.కోటపాడు : అఖండ నామ సంకీర్తన చేస్తున్న భక్తులు


రోలుగుంట: తిరువీధిలో భక్తి గీతాలాపన


మాడుగుల: కింతలి వల్లాపురంలో పాల్గొన్న భక్తులు

నాతవరం: భజన కీర్తనలు పాడుతూ మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజల్లో భక్తిభావం అలవడుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచారకుడు సినీ నటుడు లోకారపు జోగినాయుడు (జోగిబ్రదర్స్) తెలిపారు. చెర్లోపాలెం, నాతవరం గ్రామాల్లో మేలుకొలుపు ముంగిపు కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. పుర వీధుల్లో సీతారాముడు ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగిస్తూ భజనలు చేసి ఉత్సాహ పరిచారు.

జేడీపేటలో భారీ అన్న సమారాధన

మాడుగుల/మాడుగుల రూరల్: ధనుర్మాస ఉత్సవాలు ముగిసిన సందర్భంగా జేడీపేట రామాలయం వద్ద వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, సర్పంచ్ కొసిరెడ్డి కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో శనివారం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. జి. అగ్రహారంలోని వేడుకల్లో ఎంపీటీసీ ఆర్లె మాధవి దంపతులు పాల్గొన్నారు.
రోలుగుంట: మేలుకొలుపులు ముగియడంతో స్థానిక సిద్దు వినాయక సంఘం ఆధ్వర్యంలో రంగనాథాచారి, గోదాదేవి చిత్రపటాలను పురవీధులతోపాటు కొండపాలెం, కొవ్వూరు తదితర గ్రామాల్లో ఊరేగించారు. భక్తుల నుంచి స్వీకరించిన కానుకలు, సరుకులతో అన్నసమారాధన ఏర్పాటు చేశారు.
కె.కోటపాడు: రొంగలినాయుడుపాలెం రామాలయంలో హరేరామ అఖండ నామసంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ పైల పైడితల్లమ్మ, కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

స్వయంభూ విఘ్నేశ్వరునికి భోగి పూజలు

ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి తీర్థం


జనంతో కిటకిటలాడిన కూరగాయల తీర్థం


స్వయంభూ విఘ్నేశ్వరాలయం వద్ద ఆట వస్తువుల విక్రయాలు

చోడవరం: ఒక పక్క భోగి మంటల సందడి, మరో పక్క సంక్రాంతి తీర్థాలు ప్రారంభం కావడంతో గ్రామాల్లో హడావిడి చోటుచేసుకుంది. చిన్నపిల్లలకు చిక్కులు తొలగిపోవాలంటూ భోగి పండ్లు వేసి వివిధ ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదిదేవుడైన చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద మొదటి తీర్థం జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఉంచి పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం సాయంత్రం స్వామివారి తీర్థంలో గ్రామీణ వాతావరణానికి అద్దం పట్టే బెలూన్లు, పిండివంటలు, పంచదార చిలుకలు కొనుగోలు చేసేందుకు అంతా ఆసక్తి చూపారు. రంగులరాట్నాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో తీర్థం అంతా సందడి చోటుచేసుకుంది.

కిక్కిరిసిన కూరగాయల తీర్థం: జిల్లాలో ఎక్కడా లేని విధంగా స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద కూరగాయల తీర్థం జరిగింది. రైతులు పండించిన పంటలను ఇక్కడ విక్రయిస్తారు. వీటిని కొనుగోలుచేసి సంక్రాంతి రోజున పూజ చేస్తే మంచి జరుగుతుందని ప్రతీతి.

















